ఎల్బీనగర్‌లో బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

కందుకూరు ఆర్డీవో కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జగదీశ్వర్ రెడ్డి

జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం

నివాళులర్పించిన ఎమ్మెల్యేలు సబితాఇంద్రారెడ్డి, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఆర్కేపురం: సరూర్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను అంబేద్కర్ నగర్ కాలనీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల లేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం యూత్ వింగ్ మాజీ అధ్యక్షులు లోకసాని కొండల్ రెడ్డి , రాష్ట్ర గ్రంధాలయ మాజీ చైర్మన్ శ్రీధర్ , నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్,ఆర్ కే పురం డివిజన్ అధ్యక్షులు పెండ్యాల నగేశ్, సాజిద్, గౌని శ్రీనివాస్ గౌడ్ ,సుశీల రెడ్డి , రాజేశ్‌గౌడ్ , కొండా గిరి గౌడ్ ,ముక్కాల మహేందర్ రెడ్డి , మురళీదర్ రెడ్డి , రిషి , జహీర్ , పుట్టం విజయ్, ప్రత్యూష్, మధునాగుల మహేందర్ , రాగం సునీల్ యాదవ్, కడారి రాజు యాదవ్,ఆకుల అరుణ్ కుమార్ , కిరణ్ , సాయి కిరణ్ ,రాగం సురేశ్ యాదవ్,ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలి..

మన్సురాబాద్: అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయుడు బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాలకు అనుగుణంగా యువత పయనించాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఎల్బీనగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరై జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా కార్యక్రమానికి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ, రాష్ట్ర రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రామిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ముద్దగోని రామ్మోహన్ గౌడ్, కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, రావుల వెంకటేశ్వర రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొప్పుల విట్టల్ రెడ్డి తదితరులు వేర్వేరుగా హాజరై బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవాల కమిటీ కోఆర్డినేటర్ ఆడాల రమేశ్, గౌరవ అధ్యక్షుడు కొంగరి నర్సింహా రావు, నాయకులు జోగు రాములు, మల్లెపాక యాదగిరి, బాలాజీ గైక్వాడ్, రుక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి దాయకం..

కందుకూరు: సామాజిక సమానత్వం అస్పృశ్యత నిర్మూలన కోసం బాబూ జగ్జీవన్ రామ్ చేసిన అవిశ్రాంత పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కందుకూర్ డివిజన్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. శనివారం జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితమంతా దేశ సేవకు అంకితం చేసి నవభారత నిర్మాణంలో నాలుగు దశాబ్దాలు కృషి చేసిన మహోన్నతుడని కొనియాడారు. దేశ ఉప ప్రధానిగా కేంద్ర మంత్రిగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి సేవలు అందించిన మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ అని రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు కంద పెద్ద నరసింహ, మాజీ జడ్పీటీసీ పెద్దరామయ్య తెలిపారు. మండల కేంద్రంలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దెబ్బడగూడ మాజీ సర్పంచ్ దేరంగుల జంగయ్య, డైరెక్టర్ పొట్టి ఆనంద్, సురేందర్, రాయిచెట్టు శీను ,అంబేద్కర్ సంఘం నాయకులు కొమ్మగాల్ల నరసింహ, కృష్ణ పాల్గొన్నారు.

మండల కేంద్రంలో మాజీ జడ్పీటీసీ, ఏనుగు జంగారెడ్డి ,బొక్క జంగారెడ్డి బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్ రెడ్డి, కోఆర్డినేటర్ అప్జల్ భేగ్, మండల యూత్ అధ్యక్షుడు సోడపు వెంకటేశ్‌గౌడ్, సరికొండ పాండు, జగన్, డిల్లీ శ్రీధర్ ముదిరాజ్, డైరెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి ,ప్రశాంత్ కుమార్ ,సురేందర్, గాదె కుమార్ పాల్గొన్నారు.

టెలీఫోన్ కాలనీలో..

ఆర్కే పురం: రామకృష్ణ పురం డివిజన్ టెలీఫోన్ కాలనీలో బాబూజగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి హాజరై ఆయన విగ్రహానికి పూలమాల లేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చిలుక ఉపేందర్ రెడ్డి ,రామకృష్ణ పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేశ్, నేత,సరూర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్ గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ ,బండి మధుసూదన్ రావు ఖిల్లా మైసమ్మ ఆలయ చైర్మన్ సురేశ్ తలాటి రమేశ్, నేత, ధనరాజ్, గౌడ్, వెంకటేశ్ గుప్తా, గుల్షన్, ఇమ్రాన్ ఆలీ,చిక్కుల్ల శివ ప్రసాద్,అంజి రెడ్డి, శ్రీనివాస్, మహమ్మద్, దక్కయారనాయక్,షఫీ ,జగన్నాథం,లక్ష్మి, అరుణ రేణుక , జయశ్రీ పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనివి..

మలక్ పేట: దేశ ఉప ప్రధానిగా, కార్మిక శాఖ, రక్షణ శాఖ మంత్రిగా బాబూ జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని పలువురు నాయకులు పేర్కొన్నారు. జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని సీనియర్ నాయకులు మందడి విజయసింహారెడ్డి, బద్దం సురేందర్ రెడ్డి దిల్ సుఖ్ నగర్ మారుతి మందిర్ కమిటీ చైర్మన్ చిట్టం పల్లి కిరణ్ కుమార్, బీఆర్ఎస్ ముసరాంబాగ్ డివిజన్ అధ్యక్షుడు చెల్లూరి రఘునందన్ రెడ్డి, బట్టు దాసు రావు, టీపీసీసీ ఎస్సీ విభాగం రాష్ట్ర కన్వీనర్ బోనగిరి చంద్రశేఖర్, మాదిగ రాజకీయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు చిట్టుపాక ప్రభాకర్, మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్ రెడ్డి, మొండి శ్రీనివాస్ , తదితరులు మూసారాంబాగ్ బ్రిడ్జి వద్ద గల జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా పాత మలక్ పేట ,డివిజన్ లో డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి మహేందర్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామ్ కోటేశ్వర రావు, బీఆర్ఎస్ గ్రేటర్ ఆర్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు బాబు సుదర్శన్, నరసింహ, చౌకి రవికుమార్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల లేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

చంపాపేట చౌరస్తాలో..

చంపాపేట: స్వాతంత్ర్య సమరయోధుడు మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల సందర్భంగా శనివారం చంపాపేట చౌరస్తా లోని ఆయన విగ్రహం వద్ద తెలంగాణ మలిదశ ఉద్యమ కారులు బైగళ్ల రాము, రామ్, లక్ష్మణ్ ల ఆధ్వర్యంలో ఆయన జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో పొగిడి మర్రి నాగభూషణం, అభీష్టం మహ్మద్, వినోద్, రాము పాల్గొన్నారు.

సాహెబ్‌నగర్‌లో..

వనస్థలిపురం: మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని సాహెబ్‌నగర్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న హాజరై మాట్లాడారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలు రాజకీయాధికారం కోసం ఏకమవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పారంద జగ్‌మోహన్, కొంగరి మహేష్, యంజాల భిక్షపతి, లక్ష్మయ్య, నరసింహ మధు, బైండ్ల భిక్షపతి, గునిగంటి మహేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలో..

బడంగ్‌పేట్: మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని, తుక్కుగూడ, జల్ పల్లి, మీర్ పేట్, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయన విగ్రహాలకు, పూలమాలలు వేసి నివాళులర్పించారు. జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.

హయత్ నగర్ డివిజన్‌లో..

హయత్‌నగర్: స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ అని హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కొనియాడారు. శనివారం జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బీజేపీ డివిజన్ అధ్యక్షుడు గంగని శ్రీను ఆధ్వర్యంలో హయత్ నగర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



నివాళులర్పిస్తున్న మూసారాంబాగ్ బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రఘునందన్ రెడ్డి

జిల్లెలగూడ లో నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నేతలు, రమేశ్ అనిల్

మామిడిపల్లిలో నివాళులర్పిస్తున్న మాజీ మేయర్ చిగిరింత పారిజాత



నివాళులర్పిస్తున్న సీనియర్ నాయకులు మందడి విజయసింహారెడ్డి, బద్దం సురేందర్ రెడ్డి

కందుకూరులో నివాళులర్పిస్తున్న మాజీ జడ్పీటీసీలు ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి

పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న షెడ్యూల్ క్యాస్ట్ రైట్ ప్రొటెక్షన్ సొసైటీ ఎల్బీనగర్ అధ్యక్షుడు బాలాజీ గైక్వాడ్

బాలాపూర్ చౌరస్తాలో నివాళులర్పిస్తున్న నాయకులు శ్రావణ్ కుమార్, రవి నాయక్

ఓల్డ్ మలక్ పేట డివిజన్ లో నివాళులర్పిస్తున్న డివిజన్ ప్రధాన కార్యదర్శి మహేందర్, నరసింహ

జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న అర్పిస్తున్న చ్చిన లక్ష్మారెడ్డి



నివాళులర్పిస్తున్న మధుయాష్కీ గౌడ్,తదితరులు

నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

చంపాపేట చౌరస్తాలో నివాళులర్పిస్తున్న ఉద్యమకారులు

సాహెబ్‌నగర్‌లో నివాళులర్పిస్తున్న లక్ష్మీప్రసన్న,తదితరులు

మిషన్ భగీరథ కార్మికుల నిరసన

కందుకూరు ,ఏప్రిల్ 5 : మండల పరిధిలోని ముచ్చర్ల మిషన్ భగీరథ పాయింట్ వద్ద కార్మికులు ధర్నా నిర్వహించారు. మెయిన్ గేట్ వద్ద దాదాపు మూడు గంటల పాటు బైఠాయించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి బ్రహ్మయ్య మాట్లాడుతూ యాచారం మండల పరిధిలోని మొగుళ్లవంపు గ్రామానికి చెందిన యాచారం జంగయ్య 15 సంవత్సరాల నుంచి మిషన్ భగీరథలో కార్మికుడిగా పనిచేస్తూ కొత్తపల్లి గ్రామానికి ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. 15 రోజుల క్రితం కాంట్రాక్టర్, జంగయ్యను నానా దుర్భాషలాడటం ఆపరేటర్ గా సక్రమంగా విధులు నిర్వహించడం లేదు. నిన్ను సస్పెండ్ చేస్తానని బెదిరించడంతో ఆందోళన చెంది ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తెలిపారు.

మిషన్ భగీరథ పాయింటు వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

వ్యక్తి అదృశ్యం

లతీఫ్‌పాష

మలక్ పేట, ఏప్రిల్ 5: రంజాన్ పండుగ వేడుకలకు సోదరుని ఇంటికి వచ్చిన వ్యక్తి, నమాజ్ కని మసీదుకు వెళ్లి తిరిగి ఇంటికి రాని సంఘటన మలక్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ సురేశ్ కథనం ప్రకారం.. తుర్కయంజాల్ మున్సిపాలిటీకి చెందిన లతీఫ్‌పాష రంజాన్ పండుగ వేడుకల కోసమని మూసారాంబాగ్ తీగలగూడలోని తన కజిన్ సోదరుడు మహమ్మద్ నదీమ్ ఇంటికి వచ్చాడు. శుక్రవారం మధ్యాహ్నం నమాజ్ చేసేందుకు తీగల గూడా లోని సాలార్ ఏ మిల్లత్ మసీదుకు వెళ్లాడు. ఇంటికి చేరుకోకపోవడంతో ఆందోళనకు గురైన నదీమ్ అన్నిచోట్ల వెదికాడు. ఆచూకీ లభించకపోవడంతో మలక్ పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బస్తీ వాసుల సమస్యలు పరిష్కరిస్తా

అంబేద్కర్ నగర్ బస్తీ వాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్, ఏప్రిల్ 5: అంబేద్కర్ నగర్ బస్తీ వాసుల సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. శనివారం కొత్తపేట డివిజన్ పరిధిలోని అంబేద్కర్ బస్తీలో పర్యటించి పలు సమస్య లను అడిగి తెలుసుకున్నారు. వర్షపునీరు పోవడానికి సరైన ఔట్‌లెట్ లేకపోవడంతో వర్షపునీరుతో బస్తీ మునిగిపోతుందని బస్తీవాసులు తెలిపారు. డ్రైనేజీ వాటర్ మంచినీటి లైన్స్ దగ్గర కలవడం వల్ల మంచినీరు దుర్గంధవాసనగా వస్తుందన్నారు. వెంటనే ఎమ్మెల్యే సంబంధిత ఈఈ శ్రీనివాస్‌కు ఫోన్ చేసి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నికలకు ముందు ఇట్టి కాలనీ గుండా నూతన డ్రైన్స్ ఔట్‌లెట్ కోసం దాదాపు రెండు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించామన్నారు. పక్కనే ఉన్న ఎన్‌టీఆర్ నగర్ కాలనీ వాసులు అభ్యంతరం తెలుపగా పనులు నిలిచిపోయాయన్నారు. అనంతర మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో మాట్లాడి డ్రైన్స్ సమస్యలను పరిష్కరించాలని కోరడం జరిగిందన్నారు. మహేశ్ రెడ్డి, రాంచందర్,బస్తీవాసులు యాదగిరి, కార్తీక్, రమేశ్, నారాయణ, శారద, ఎల్లమ్మ, నర్సమ్మ, పద్మ, వెంకటమ్మ పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదువుకోవాలి

బ్రోచర్లు ప్రారంభిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

బడంగ్‌పేట్, ఏప్రిల్ 5: మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తీగల కృష్ణారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో 23వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర సినిమాటోగ్రఫీ, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి, కళాశాల చైర్మన్ తీగల కృష్ణారెడ్డి,సెక్రటరీ హరినాథ్ రెడ్డి, ట్రెజరర్ అమర్నాథ్‌రెడ్డి , ఉపాధ్యాయులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా వేల మంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత తీగల కృష్ణారెడ్డి దని తెలిపారు. ఎంతోమంది పట్టభద్రులు ఈ కళాశాలలో చదివి ఉన్నత స్థాయికి చేరుకున్నారని అన్నారు.

ఉల్లాసంగా గ్రాడ్యుయేషన్ డే

బహుమతులను అందజేస్తున్న పాఠశాల డైరెక్టర్ కర్ర గోవర్ధన్ రెడ్డి

సైదాబాద్, ఏప్రిల్ 5 : చంపాపేట శ్రీ త్రివేణి పాఠశాలలో కిండర్ గార్డెన్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల డైరెక్టర్, కారస్పాండెంట్ కర్ర గోవర్ధన్ రెడ్డి, ఆక్స్ ఫర్డ్ అడ్వాంటేజ్ అకడమిక్ ఎక్స్‌పర్ట్ రవీందర్ డుంగా, టీచర్ కౌన్సిలర్ అంజుం ఫిర్దౌస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు క్రమశిక్షణతో లక్ష్యాన్ని చేరుకునేందుకు శ్రమించాలని అప్పుడే తగిన ఫలితాలు అందుతాయన్నారు. చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు, కిండర్ గార్డెన్ ప్రయాణ ప్రెజెంటేషన్ ఆకర్షణగా నిలిచాయి. ఇంటరాక్టివ్ సెషన్‌లో చిన్నారులు చురుకైన ప్రశ్నలతో అతిథులను ఆశ్చర్యపరిచారు. చిన్నారులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు పంపిణీ చేయడం జరిగింది.

శ్రీ కల్పతరువు పుస్తకావిష్కరణ

పుస్తకావిష్కరణ చేస్తున్న కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి

హయత్ నగర్, ఏప్రిల్ 5 : హయత్ నగర్ డివిజన్ పరిధిలోని సూర్య నగర్ కాలనీలో శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి వారి ఆలయంలో స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి చేతుల మీదుగా కాలనీ వాసులతో కలిసి శ్రీ కల్పతరువు పుస్త కావిష్కరణ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు గంగాని శ్రీను, కాలనీ అధ్యక్షుడు యాదగిరి గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

లాయర్ల సంక్షేమానికి కృషి చేస్తా

ప్రభాకర్ గౌడ్ ను సన్మానిస్తున్న న్యాయవాదులు

హయత్ నగర్, ఏప్రిల్ 5 : హయత్ నగర్ కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన మోడేం ప్రభాకర్ గౌడ్ ను రంగారెడ్డి జిల్లా కోర్టు ఆవరణలో స్థానిక అడ్వకేట్లు, కోర్టు సిబ్బంది శాలువా కప్పి పూల మొక్క అందజేసి శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హయత్ నగర్ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ.. అడ్వకేట్ల సంక్షేమ అభివృద్ధి కోసం తాను నిరంతరం పనిచేస్తానని హామీ ఇచ్చారు. న్యాయం కోసం న్యాయస్థానం వద్దకు వచ్చే పేద, మధ్యతరగతి వర్గాల ఫిర్యాదుదారులకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని భరోసానిచ్చారు.

రౌడీ షీటర్ నగర బహిష్కరణ

బడంగ్‌పేట్, ఏప్రిల్ 5: రాచకొండ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రౌడీ షీటర్ దాసరి సురేందర్, అలియాస్ సూరిని నగర బహిష్కరణ చేశామని సీఐ నాగరాజు తెలిపారు. మీర్ పేట పోలీస్ స్టేషన్ తోపాటు పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో వివిధ నేరాలకు పాల్పడిన రౌడీ షీటర్ దాసరి సురేందర్ వృత్తి కారు డ్రైవర్. బాలాపూర్ మండలంలోని జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న శ్రీరామ్ నగర్ కాలనీ లో నివాసం ఉంటాడన్నారు . అతడి స్వస్థలం వరంగల్ జిల్లా నెక్కొండ మండలం, నాగారం గ్రామం. అతడిపైన సుమారు 40 కి పైగా దొంగతనం, మర్డర్, గొడవ లకు సంభంధించిన కేసులు ఉన్నాయి. నగరంలో అవాంఛనీయ సంఘటనకు పాల్పడకుండా ఉండటానికి 6 నెలల పాటు నగర బహిష్కరణ చేశామని సీఐ తెలిపారు. నగరంలో ఉంటే శాంతి భద్రతల సమస్య తలెత్తుతుందన్నారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అనేక కేసులు ఉన్నాయని తెలిపారు.